www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 5 డిసెంబర్ 2025
5
చిత్తూరు



నేడు విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ఈనెల 5వ తేదీన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలలో మెగా 3.0ను ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పండుగ వాతావరణంలో నిర్వహించనున్నారని, విద్యార్థుల తల్లిదండ్రులు అందరూ పాల్గొని విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి, పాఠశాల పురోగతికి తగిన సలహాలు, సూచనలు అందించాలని జిల్లా విధ్యాశాఖాధికారి బి.వరలక్ష్మి, సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కో-ఆర్డినేటరు మద్దిపట్ల వెంకటరమణ తెలిపారు. తల్లిదండ్రుల సమావేశంకుగాను ప్రతి పాఠశాలకు విద్యార్థుల సంఖ్యను బట్టి రూ. 900 నుండి రూ.9,000లవరకు చిత్తూరు జిల్లా మొత్తంగా 2460 పాఠశాలలకుగాను రూ.47,54,250లు పాఠశాల అకౌంట్‌కు జమ చేయడమైనదని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు, పూర్వవిద్యార్థులు, దాతలు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొంటారని తెలపారు.

'డిడిఓ' ద్వారా క్షేత్రస్థాయిలో అభివృద్ధి

వర్చువల్‌గా 77 డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసులను ప్రారంభించిన డిప్యూటీ సిఎం



సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసుల ద్వారా క్షేత్రస్థాయిలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేయనున్నట్లు రాష్ట్ర డిప్యూటీ సిఎం, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. గురువారం చిత్తూరు రెడ్డిగుంట వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసును ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటి సిఎం మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్య స్థాపనకు ఎన్‌టిఏ కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని, అందులో భాగంగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి డివిజన్ స్థాయిలో డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసులను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. చిత్తూరు కలెక్టరేట్ నుండి రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 77 డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసులను డిప్యూటీ సిఎం కొణిదెల పవన్ కళ్యాణ్ వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో రాష్ట్రానికి సహాయ సహకారాలు అందుతున్నాయని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం 73వ రాజ్యాంగ సవరణ స్ఫూర్తితో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల్లో పలు సంస్కరణలు తీసుకొచ్చామని, ఇందులో భాగంగా రాష్ట్రంలో 77 డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసులను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యాలయాల్లో పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి డిడిఓ, డిఎల్‌పిఓ, ఏపిడి, డ్వామా ఇతర అధికారులు సేవలందించనున్నారని తెలిపారు. గ్రామస్థాయిలో 7,244 క్లస్టర్లను రద్దు చేసి 13,350 గ్రామ పంచాయతీలను స్వయం పాలన సంస్థలుగా మార్చి ప్రతి పంచాయతీకి ఒక పంచాయతీ సెక్రెటరీని నియమించామన్నారు. 10 వేలు జనాభా దాటిన గ్రామపంచాయతీలకు ఒక గెజిటెడ్ ఆఫీసర్‌ను పంచాయతీ డెవలప్మెంట్ అధికారిగా నియమించామన్నారు. ప్రస్తుతం ఉన్న 5 గ్రేడ్ల పంచాయతీ సెక్రెటరీలను మూడు గ్రేడ్‌లుగా చేస్తూ పంచాయతీ సెక్రెటరీ పేరును పంచాయతీ అభివృద్ధి అధికారిగా మార్చామన్నారు. పంచాయతీరాజ్ సంస్థలను పటిష్టం చేయడానికి ఒక ప్రత్యేక ఐటి వింగ్‌ను ఏర్పాటు చేశామన్నారు. జిల్లా స్థాయి నుండి గ్రామస్థాయి వరకు ప్రజలకు మెరుగైన సేవలను అందించనున్నట్లు పేర్కొన్నారు.

పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ విఆర్.కృష్ణతేజ మాట్లాడుతూ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల పాలనాపరమైన సంస్కరణల్లో భాగంగా జిఓఎంఎస్ నెంబర్ 57, 58లను తీసుకు రావడం జరిగిందని తెలిపారు. మండల స్థాయిలో అభివృద్ధి శాఖకు ఎంపిడిఓలు, రెవెన్యూ శాఖకు తహశీల్దార్లు, పోలీసు శాఖకు సర్కిల్ ఇన్స్పెక్టర్లు ఉంటారని వీరికి సంబంధించి రెవెన్యూ, పోలీసు శాఖకు మాత్రమే డివిజనల్ కార్యాలయాలు ఉన్నాయని, ప్రస్తుతం ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులతో ఇకపై పంచాయతీరాజ్ శాఖకు కూడా ఒక డివిజనల్ స్థాయి అధికారి ఉంటారన్నారు. గ్రూప్ 1 ద్వారా కూడా ఈ పోస్టులను భర్తీ చేయవచ్చన్నారు. ప్రభుత్వం ఉద్యోగాలను ఆశిస్తున్న యువతకు ఇది ఒక గొప్ప అవకాశం అన్నారు. వర్చువల్ విధానంలో శ్రీకాకుళం నుండి వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు, తెనాలి నుండి పౌర సరఫరాశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, నెల్లూరు జిల్లా ఆత్మకూరు నుండి దేవాదాయశాఖ మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి, పెనుగొండ నుండి బిసి సంక్షేమశాఖ మంత్రి సవితమ్మలు పాల్గొన్నారు. శ్రీకాకుళం, తెనాలి, పాడేరు డివిజనల్ డెవలప్మెంట్ అధికారులు డిప్యూటీ సిఎంతో వర్చువల్‌గా తమ అభిప్రాయాలను పంచుకున్నారు. కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ పంచాయతీరాజ్ శాఖలో తీసుకువచ్చిన సంస్కరణల ద్వారా పాలనాపారంగా రెట్టింపు ఉత్సాహంతో పనిచేయడంతో పాటు పిఆర్ అండ్ ఆర్‌డి శాఖ బలోపేతం చేసినట్లు అవుతుందన్నారు. డివిజన్ స్థాయిలో ఆర్‌డిఓ తరహాలో పంచాయతీ రాజ్‌శాఖకు డివిజినల్ డెవలప్మెంట్ ఆఫీసుల ఏర్పాటుతో వీరికి ఏపిడి, డిఎల్‌డిఓల సమాన స్థాయి అధికారాలు ఉంటాయని తెలిపారు. చిత్తూరు జిల్లాలో 4 రెవెన్యూ డివిజన్‌లు ఉన్నాయన్నని ఈ కార్యాలయాలను జి ప్లస్ వన్ తరహాలో జెడ్‌పి నిధుల నుండి కార్యాలయ భవనాలు, మౌలిక వసతుల కల్పన చేయడం జరుగుతుందన్నారు. పంచాయతీ రాజ్ శాఖలో ఎంపిడిఓలు, డిడిఓల సమన్వయంతో జిల్లా అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో చిత్తూరు, పూతలపట్టు, తిరుపతి, కోడూరు ఎంఎల్ఏలు గురజాల జగన్మోహన్, కె.మురళీ మోహన్, ఆరణి శ్రీనివాసులు, ఆరవ శ్రీధర్, నగర మేయర్ అముద, చుడ ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, మాజీ ఎంఎల్‌సి రాజసింహులు పాల్గొన్నారు.



కూటమి నాయకుల సమావేశంలో..

15 ఏళ్లు ఇదే స్ఫూర్తి కొనసాగితే సుస్థిర అభివృద్ధి

"వర్షించని మేఘం.. శ్రమించని మేధావి" ఉన్నా లేకపోయినా ఒక్కటే.. అలాగే కూటమి ప్రభుత్వానికి ఇంత బలం ఉండి, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వ్యవస్థల్లో మార్పులు తీసుకురాకపోతే మనకు ఎన్ని పదవులు ఉన్నా నిష్ప్రయోజనమే అని ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. డిడిఓ ప్రారంభించిన అనంతరం జనసేన, టీడీపీ, బీజేపీ నేతలతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమిలో ఉన్న మూడు పార్టీల నాయకులకు విభిన్న భావజాలాలు ఉన్నా... మనందరం రాష్ట్రం బాగుండాలి.. అరాచకాలు ఉండకూడదనే సదుద్దేశంతో ఒక గొడుగు కిందకు వచ్చి కూటమిగా ఏర్పడ్డామని గుర్తు చేశారు. చిన్నచిన్న మనస్పర్ధలు ఉండటం సహజమని, మాట్లాడుకుంటే అన్ని సమస్యలు తీరతాయని అన్నారు. ఐక్యతతో మరో 15 ఏళ్లు కష్టపడితే రాష్ట్రానికి సుస్థిర అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. ఎమ్మెల్యేలు గురజాల జగన్‌మోహన్, ఆరణి శ్రీనివాసులు, మురళీ మోహన్, అరవ శ్రీధర్, ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, శ్రీకాళహస్తి ఆలయ ఛైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ పాల్గొన్నారు.

స్వచ్ఛరథాలు పరిశీలన..




స్వచ్ఛాంధ్ర స్ఫూర్తిని పల్లె ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడానికి పంచాయతీరాజ్ శాఖ ఇటీవల ప్రయోగాత్మకంగా చేపట్టిన స్వచ్ఛరథాలను పవన్ కళ్యాణ్ పరిశీలించారు. తిరుచానూరు, కరకంబాడీ పంచాయతీల నుంచి తీసుకొచ్చిన స్వచ్ఛరథాల దగ్గరకు వెళ్లి ప్రజలకు అందుతున్న సేవలను తెలుసుకున్నారు. పొడి చెత్త, పనికిరాని వస్తువులు తీసుకొస్తే ప్రజలకు అందిస్తున్న నిత్యావసరాలను పరిశీలించారు. ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని అధికారులను అభినందించారు.

డిప్యూటీ సిఎంకు ఘనస్వాగతం, వీడ్కోలు

రేణిగుంట: చిత్తూరు జిల్లాలో ఒక్కరోజు పర్యటన నిమిత్తం డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ గురువారం ఉదయం 10.30 గంటలకు రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రికి ఘన స్వాగతం లభించింది. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు, తిరుపతి, చంద్రగిరి, శ్రీకాళహస్తి, రైల్వే కోడూరు ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు, పులివర్తి నాని, బొజ్జల సుధీర్ రెడ్డి, ఆరవ శ్రీధర్, రాష్ట్ర హ్యాండ్లూమ్ కార్పొరేషన్ ఛైర్మన్ హరిప్రసాద్, శ్రీకాళహస్తి మార్కెట్ కమిటీ ఛైర్మన్ చెంచయ్యనాయుడు, అడిషనల్ ఎస్పీ రవి మనోహరాచారి, శ్రీకాళహస్తి ఆలయ ఛైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, శ్రీకాళహస్తి ఆర్‌డిఓ భాను ప్రకాష్‌రెడ్డి, డ్వామా పీడీశ్రీనివాసరావు, తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి ఉప ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా విమానాశ్రయం వెలుపల ప్రజల వద్ద నుండి పవన్ కళ్యాణ్ అర్జీలు స్వీకరించారు. అనంతరం 10.40 గంటలకు రోడ్డు మార్గాన చిత్తూరుకు బయల్దేరి వెళ్ళారు. పలు కార్యక్రమాల్లో పాల్గొన్న తరువాత సాయంత్రం రోడ్డు మార్గాన రేణిగుంట విమానాశ్రయానికి చేరుకుని అక్కడి నుంచి విజయవాడకు బయలుదేరి వెళ్లారు.

పలమనేరులో డిడి ఆఫీసు ప్రారంభించిన ఎమ్మెల్యే



పలమనేరులో..

పలమనేరు: ప్రజావసరాలను తక్షణం పరిష్కరించే దిశగా పక్కా ప్రణాళికలతో ప్రభుత్వం చర్యలు తీసుకుందని పలమనేరు ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి పేర్కొన్నారు. వెలుగు కార్యాలయ భవనంలో డివిజనల్ లెవెల్ డెవలప్మెంట్ కార్యాలయాలన్ని ప్రారంభించారు. డీఎల్‌డీవో రామచంద్ర, ఉపాధి హామీ ఎపిడి ధనలక్ష్మి, డీఈ పిఆర్ మహేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి పాల్గొన్నారు.

కుప్పం: రాష్ట్రవ్యాప్తంగా డిడిఓ కార్యాలయాలను చిత్తూరులో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వర్చువల్ విధానంలో ప్రారంభించారు. కుప్పంలో డిడిఓ కార్యాలయాన్ని ఆర్టీసీ వైస్ ఛైర్మన్ మునిరత్నం, టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతారాం ప్రారంభించారు. రెస్కో ఛైర్మన్ ప్రతాప్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ రాజు, మండల అధ్యక్షుడు రాజగోపాల్ పాల్గొన్నారు.



కుప్పంలో..

సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్



వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ సుమిత్ కుమార్

జిల్లాలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్‌కు తెలియజేసారు. ఏపీ సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి గురువారం సీజనల్ వ్యాధుల నియంత్రణ, వైద్య ఆరోగ్య సేవలు, ధాన్యం సేకరణ, ఎరువులు పంపిణీ, ప్రభుత్వ సేవలలో ప్రజల సంతృప్తి స్థాయి, ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సేవలు తదితర అంశాలపై జిల్లాల కలెక్టర్లతో సీఎస్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాలో చేపడుతున్న కార్యక్రమాలను కలెక్టర్ సుమిత్ కుమార్ సీఎస్‌కి వివరించారు. ఈసందర్భంగా సీఎస్ విజయానంద్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రతీ సేవలలోనూ ప్రజల సంతృప్తిస్థాయిని పెంచేలా అధికారులు పనిచేయాలన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రులలో సామాన్య ప్రజలకు వైద్య సేవలందించడంలో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఎరువుల పంపిణీ, ధాన్యం కొనుగోలు రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల నియంత్రణకు పూర్తిస్థాయిలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ప్రభుత్వ ఆసుపత్రులలో సామాన్య ప్రజలకు మెరుగైన వైద్య సేవలందేలా చూస్తున్నామన్నారు. ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రతీ సేవలలోనూ ప్రజల సంతృప్తిస్థాయని పెంచేలా కృషి చేస్తున్నామన్నారు.

ఎన్‌సిడి సర్వే క్వాలిటీగా చేయాలి: కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ఎన్‌సిడి సర్వే ప్రతి పీహెచ్‌సీలో క్వాలిటీగా బలోపేతం చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఎన్‌సిడి 4.0 సర్వేపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డిటి సుధారాణి, డిసిహెచ్ఎస్ పద్మాంజలి, జిల్లాలోని వైద్యాధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రూరల్‌లో క్షేత్రస్థాయిలో పనిచేయు ఏఎన్ఎంలకు మరోకసారి ఎన్సీడీపై శిక్షణ ఇవ్వాలన్నారు. ప్రతిరోజు ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు 10కేసులు చొప్పున వారంకు 70కేసులు సర్వే చేయాలని నిర్ణయించారు. కాని చిత్తూరు జిల్లా చాలా తక్కువ సర్వే 28 శాతం నమోదు అవుతుంది. మీకు ఉన్న జనాభాలో 5శాతం ఎన్సిడి అనుమానిత కేసులుగా నమోదు కావాలి. కావున ప్రతి ఒక్కరు ఈ సర్వే కార్యక్రమాన్ని క్వాలిటీగా నిర్వహించాలని తద్వారా ఎలాంటి కేన్సర్ కేసులు సమాజంలో లేకుండా ప్రతి ఒక్కరూ త్వరితగతిన చికిత్స తీసుకున్నచో మరణాలు సంభవించవని తెలిపారు. కావున క్షేత్రస్థాయి సిబ్బంది అవగాహన కల్పిస్తూ ప్రతిరోజు ఈ సర్వేని క్వాలిటీగా నిర్వహించాలన్నారు. ఎన్సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ గిరి, శ్రీవాణి, ప్రోగ్రాం అధికారులు, డాక్టర్లు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ కాలనీల అభివృద్ధికి రూ.13 కోట్లు: కలెక్టర్



ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ప్రధానమంత్రి ఆదర్శ గ్రామాల కింద ఎస్సీ, ఎస్టీ కాలనీలను ఎంపిక చేసి అభివృద్ధి చేయడానికి సుమారు రూ.13 కోట్లు నిధులు మంజూరు చేయడం జరిగిందని, కాలనీలలో నాణ్యమైన అభివృద్ధి పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి స్వామిత్వ సర్వే, ఆధార్ కార్డు నమోదు, శానిటేషన్, సీజన్లో వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన, గ్రామ వార్డు సచివాలయాలలో మొదలే అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత ఎంపీడీవోలకు, ఎమ్మార్వోలకు, ఆర్డబ్ల్యూఎస్, ఇతర అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ, ఎస్టీ గ్రామాలలో ఆదర్శయోజన గ్రామాలను ఎంపిక చేయడం జరిగిందని, మొదటి విడత కొన్ని గ్రామాలకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. ప్రతి గ్రామానికి రూ.20 లక్షలు చొప్పున జడ్పీ నిధుల నుంచి సుమారు రూ.13 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఎస్సీ, ఎస్టీ కాలనీలలో సోలార్ లైట్లు, తాగునీటి పైపులైన్లు, బోర్ వెల్స్, నాణ్యమైన పనులు చేపట్టాలన్నారు. అలాగే స్వామిత్వ సర్వే ద్వారా గ్రామ పంచాయతీ పరిధిలో ప్రతి ఇల్లు, గవర్నమెంట్, ప్రైవేటు ఇంటి యాజమానుల వివరాలు, పోరంబోకు స్థలాలు ,రోడ్లు, బోర్లు, బావులు, డ్రైన్లు అసెస్మెంట్ రిజిస్టర్‌లోఅప్డేట్ చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో ఉన్న ఓవర్ అండ్ ట్యాంకును పరిశుభ్రంగా ఉండే విధంగా ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ శాఖ అధికారులు నిరంతర పర్యవేక్షణలో ఉండాలని ఆదేశించారు. గ్రామ, వార్డు సచివాలయాలలో సిబ్బంది ప్రతి ఒక్కరు హాజరయ్యే విధంగా చర్యలు చేపట్టాలని, వ్యక్తిగత సెలవుల్లో ఉన్న సచివాలయం సిబ్బందిని ఏ కారణాలతో సెలవులు పెట్టారో సంబంధిత ఎంపీడీవోలు పరిశీలించాలన్నారు. కార్యక్రమంలో డిపిఓ ప్రభాకర్ రావు, డిఎల్‌డిఓ రవికుమార్, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు పాల్గొన్నారు.

రుయాలో అరుదైన శస్త్ర చికిత్స

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: తిరుపతి రుయా ఆసుపత్రిలో పిడియాట్రిక్ వైద్య బృందం బాలుడికి అరుదైన శస్త్రచికిత్స విజయవం తంగా నిర్వహించారు. రుయా చిన్న పిల్లల ఆసుపత్రి పిడియాట్రిక్ సర్జన్ డాక్టర్ ఏబి జగదీష్ గురువారం ఆసుపత్రి ప్రాంగణంలో విలేకర్లతో మాట్లాడుతూ పులివెందుల, రాజీవ్ కాలనీకి చెందిన 3 ఏళ్ల మహీ నాలుగు రోజుల క్రితం ప్లాస్టిక్ క్యాప్‌ను మింగడంతో అది ఊపిరితిత్తుల్లో ఇరుక్కుపోయింది. దగ్గు, శ్వాసకోశ సమస్యలతో బాలుడు రుయా చిన్నపిల్లల ఆసుపత్రికి వచ్చారని, ఆసుపత్రి వైద్యులు బాలుడికి సీటీ స్కాన్ నిర్వహించారని, ఇందులో బాలుడు ఊపిరితిత్తుల్లో ప్లాస్టిక్ క్యాప్ కనిపించిందన్నారు. పీడియాట్రిక్ వైద్య బృందం రిజిడ్ బ్రోంకోస్కోపీ ద్వారా ఆ క్యాప్‌ను సాఫీగా బయటకు తీశారని తెలిపారు. ఇలాంటి అరుదైన ఆపరేషన్ రుయా హాస్పిటల్‌లో చేయడం ఇదే మొదటి సారి అని, బాలుడికి అరుదైన ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించామన్నారు. చిన్నారి ప్రస్తుతం పూర్తిగా కోలుకున్నాడని తెలిపారు. రుయా ఆసుపత్రిలో అత్యాధునిక పరికరాలతో అరుదైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయాన్నారు. రోగులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అరుదైన శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించిన రుయా వైద్య బృందాన్ని ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రాధా అభినందించారు.

వీడని వర్షం

- నేలకొరిగిన వరి, రాగి
- పది రోజులైనా తేమ తగ్గదంటున్న రైతులు
- కోతకు వచ్చిన పంటలు నేలపాలు
- ఆదుకోవాలని రైతుల వినతి



పూర్తిగా నేలవాలిన రాగి పైరు

ప్రజాశక్తి -పలమనేరు రూరల్ (గంగవరం) : దిత్వా తుపాను ఇంకా వీడలేదు..ముసురు వర్షం కురుస్తోంది. జడి వానకు పొలాల్లో నీరు నిండిపోయింది. పండించిన వరి, రాగి పంటలు వాలిపోయాయి. వర్షం తగ్గకపోవడంతో నిలిచి పోయిన నీటితో పంట నాని తీవ్ర నష్టం వస్తుందని రైతులు భయాందోళనకు గురవుతున్నారు. వర్షం తగ్గినా ఇంకా పది రోజులు పొలాల్లో తడి ఆరే పరిస్థితి లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

నేలకొరిగిన వరి, రాగి

పలమనేరు రూరల్ మండల పరిధిలోని సముద్రంపల్లి, పందేరుపల్లి, కూరుమాయి, జల్లిపేట, కాలువ పల్లితో పాటు పలు ప్రాంతాలు కౌండిన్య నదికి చుట్టుపక్కల గ్రామాలలో అధిక సంఖ్యలో రైతులు వరి సాగు చేశారు. ప్రస్తుతం కురుస్తున్న జడివానకు వరి పంట పూర్తిగా నేలమట్టం అయింది. కొంతమంది రైతులు మెట్ట ప్రాంతాలలో రాగి పంటలు పండించారు. ఇవి కూడా పూర్తిగా నేల మట్టమయ్యాయి. సుమారు వరి, రాగి పంట వంద ఎకరాల్లో నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పది రోజులైనా తేమ తగ్గదంటున్న రైతులు

పొలాల్లో పూర్తిగా నీరు నిలిచిపోవడంతో పంటలు వాలిపోయి మిషన్లతో కోసేందుకు వీలు లేక పోయిందని రైతులు వాపోతున్నారు. ప్రస్తుత వర్షానికి పది రోజులైనా తేమ తగ్గే పరిస్థితి లేదని అక్కడికి మిషన్లు వెళ్లేందుకు కూడా వీలులేని పరిస్థితి ఏర్పడిందని రైతులు పేర్కొంటున్నారు.

కోతకు వచ్చిన పంటలు నేలపాలు

ప్రస్తుత వర్షాల నేపథ్యంలో పలమనేరు రూరల్ మండల పరిధిలో ఐదు గ్రామాలతో పాటూ కౌండిన్య నది పరిసర ప్రాంత పొలాల్లో వరి, రాగి మొత్తం నేల వాలిపోయి పూర్తిగా నష్టం వాటిల్లే పరిస్థితి ఏర్పడిందన్నారు. పొలాల్లో నీరు చేరడంతో కోత మిషన్లు వచ్చే పరిస్థితి కూడా కరువైందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రాగి పంట అధికం

ప్రస్తుతం వరి ధాన్యం కంటే రాగి ధర 1,500 రూపాయలు చొప్పున ఎక్కువ ఉందని చాలామంది రైతులు రాగి పంట పండించామని ప్రస్తుతం రాగి క్వింటాలు 4 వేల రూపాయలు ధర వుందని అదే వరి ధాన్యం రూ.2వేల నుండి రూ.2,200 వరకు మాత్రం వుందని దీంతో చాలామంది రైతులు రాగి పంటలు పండించారని రైతులు పేర్కొంటున్నారు.

పంట పూర్తిగా నేలమట్టమైంది..



జడివానకు పంట పూర్తిగా నేలమట్టమైంది. పంట పొలాల్లో తేమ తగ్గే వరకు మిషన్లు పొలాల్లోకి వెళ్లేందుకు వీలు లేదు. వేల రూపా యలు ఖర్చు చేసి పంటలు పండించి కోత దశలో ఇలా నష్టం వాటిల్లుతుందని అనుకోలేదు. కౌండిన్య నది పరిసర ప్రాంతాలలో వరి పంటలు పూర్తిగా మునిగిపోయాయి. నీటిమట్టం తగ్గేదాకా కోయడానికి వీలు కాదంటున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలి..

- శ్రీనివాసులు, వరి రైతు

కౌలు పంటకు నష్టం



నాకు భూమి లేదు.. కౌలుకు తీసుకుని రెండు ఎకరాల్లో రాగి పంట చేశాను.. పంట చాలా బాగుందని ఇటీవల కురిసిన జడివానకు రాగి పంట పూర్తిగా నేలమట్టమైంది. కనీసం పెట్టుబడి కూడా రాదు..ఇలాగే పది రోజులు గడిస్తే పొలంలోని ధాన్యం మొలకలు వచ్చేస్తుంది.. నేను పండించిన పంటలో భూమి యజమానికి ఏం ఇవ్వాలి? నేను ఏమి తీసుకోవాలి?. చేతికి వచ్చి 25 నుండి 30 క్వింటాళ్ల వరకు రాగులు వచ్చేవి..

- సుబ్రహ్మణ్యం, రైతు.

జగనన్న లేఔట్ల లెక్క.. పక్కా..

- ఇళ్లస్థలాల్లో అక్రమాలు వెలుగులోకి..
- అనర్హుల ఇళ్ల పట్టాలు రద్దు పై కసరత్తు
- లే అవుట్లలో రెవెన్యూ అధికారుల తనిఖీలు

ప్రజాశక్తి- చిత్తూరు (యాదమరి)

గత ప్రభుత్వం పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చేందుకు జిల్లా వ్యాప్తంగా జగనన్న కాలనీలు ఏర్పాటు చేశారు. అర్హులకైన పేదలకు అందాల్సిన ఇంటి పట్టాలు చాలా వరకు అనర్హులైన వైసిపి కార్యకర్తలు వారి బంధువులు, సన్నిహితుల కుటుంబాలకు, ఒకే కుటుంబంలోనే ఇద్దరు, ముగ్గురికి పట్టాలు జారీ చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఆయా కాలనీలో అక్రమలపై కూటమి ప్రభుత్వం పక్కాగా రెవెన్యూ అధికారులతో సర్వే చేయనుంది.

చిత్తూరు నియోజకవర్గంలో 45 లేఅవుట్లు 7852 ఇంటి పట్టాలు మంజూరు చేశారు. అలాగే పూతలపట్టులో107 లేఔట్లలో 5040, గంగాధర్ నెల్లూరులో 151 లేఔట్లలో 5548, నగరిలో 49 లేఔట్లలో 4362 ఇంటి స్థలాలను లబ్ధిదారులకు ఇచ్చారు. వీటిపై రెవెన్యూశాఖల అధికారులు విచారణ చేపట్టనున్నారు. వైసిపి ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన జగనన్న కాలనీలో ఇంటి పట్టాల లెక్కలు.. రెవెన్యూ అధికారులు పక్కాగా తేల్చనున్నారు. ప్రతి ఇంటి స్థలం మ్యాపింగ్ ప్రక్రియ చేపట్టనున్నారు. మ్యాపింగ్ ప్రక్రియతో అక్రమాలలో ఇంటస్థలాలు పొందిన లబ్ధిదారులు పట్టాలు రద్దు చేయనున్నారు.



చిత్తూరు జిల్లాలో చిత్తూరు, నగరి, గంగాధర్ నెల్లూరు, పూతలపట్టు నియోజకవర్గాల్లో జగనన్న కాలనీలలో ఇంటి పట్టాలు అనర్హులకు అధిక శాతం అందినట్లు విమర్శలున్నాయి. జగనన్న కాలనీ పేరుతో లేఔట్‌లో ఏర్పాటు చేసి పేదలకు గ్రామాల్లో సెంటున్నర, పట్టణాల్లో సెంటు స్థలంలో ఇళ్ల స్థలాలు మంజూరు చేశారు.

వైఎస్ఆర్సిపి కార్యకర్తలు బినామీ పేర్లతో తమ చేతివాటం ప్రదర్శించారని బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. ఇలా అక్రమంగా పొందిన ఇంటి స్థలాలను అధికారులు గుర్తించనున్నారు.

కూటమి ప్రభుత్వం ఆరు నెలల క్రితం సర్వే చేపట్టింది. గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇంటి స్థలం ఇవ్వనుంది. వీలైనంత త్వరగా అర్హులకు ఇంటి నివాస పట్టాలు జారీకి కసరత్తు వేగవంతం చేస్తుంది. ఈ క్రమంలో జగనన్న లేఔట్లలో ఖాళీగా ఉన్న ఇళ్ల స్థలాలు, అనర్హులకు జారీ చేసిన ఇంటి స్థలాలను గుర్తించి వాటిని రద్దు చేసి అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేయనున్నారు. జగనన్న కాలనీలో ప్రతి లేఔట్లలో జారీ చేసిన ఇంటి స్థలాలు పరిశీలనకు జిల్లా అధికార యంత్రాంగం దృష్టి సారించింది. లేఔట్లలో కోర్టు కేసులు ఉన్న ఇంటి స్థలం మినహా మిగిలిన ప్రతి ఇంటి స్థలం మ్యాపింగ్ పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులు, వీఆర్వోలు ఆదేశాలు జారీ చేశారు. పట్టాలు పొందిన వారి లేఔట్లను గుర్తించి అధికారులకు ఇవ్వనున్నారు. లేఔట్లలో ఖాళీ స్థలాలు వివరాలు పూర్తి స్థాయిలో లెక్క తేలనున్నాయి.

నిత్యాన్నదాన ట్రస్ట్‌కి విరాళం



చెక్కును అందజేస్తున్న దాత నాగమ్మ

ప్రజాశక్తి- ఐరాల: శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం నిత్య అన్నదానం ట్రస్ట్‌కి రూ.5లక్షల చెక్కు దాత తిరుపతి వాస్తవ్యులు టి.నాగమ్మ ఆలయ ఏఈఓ రవీంద్రబాబుకి అందజేశారు. ఈ సందర్భంగా వీరికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ సూపరింటెండెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ చిట్టిబాబు పాల్గొన్నారు.

వరసిద్ధుని సేవలో టిజిఆర్ఇడిసిఓ ఛైర్మన్



శ్రీవరసిద్ధి వినాయక స్వామివారిని తెలంగాణ రాష్ట్ర పునరుత్పాదక ఇంధన అభివృద్ధి కార్పొరేషన్ (టిజిఆర్ఇడిసిఓ) ఛైర్మన్ డాక్టర్ ఎ.శరత్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వీరికి ఆలయ ఏఈఓ రవీంద్రబాబు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేష వస్త్రం చిత్రపటాన్ని అందజేశారు.

కడ అభివృద్ధికి రూ.15 కోట్ల మంజూరు

ప్రజాశక్తి- కుప్పం

కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ (కడ) అత్యవసర అభివృద్ధికి ప్రభుత్వం రూ. 15 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కుప్పం నియోజకవర్గ పరిధిలో ప్రజాప్రతినిధులు పర్యటించినప్పుడు ప్రజల నుండి వచ్చిన సమస్యలు, అర్జీల పరిష్కారానికి నిధులు కేటాయించాలంటూ చిత్తూరు కలెక్టర్ సుమిత్ కుమార్ విజ్ఞప్తి నేపథ్యంలో కడ అత్యవసర అభివృద్ధికి రూ.15 కోట్లు కేటాయిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. రూ.15 కోట్లను కడ ఖాతాలో జమ చేసినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ముళ్ల పొదలు తొలగింపు


ముళ్లపొదల తొలగింపులో పాల్గొన్న అధికారులు,నాయకులు

ప్రజాశక్తి- రామకుప్పం: మండలంలోని రామా పురం తండా మీదుగా 89 పెద్దూరు ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న ముళ్ల పొదలను టిడిపి మండల అధ్యక్షుడు వెంకటరమణ ఆధ్వర్యంలో జెసిబి ద్వారా తొలగించి శుభ్రం చేశారు. రెండు రోజుల క్రితం ద్విచక్ర వాహనం, మినీ టెంపో ఢీకొని వ్యక్తికి గాయాలైన సంఘటన చోటు చేసుకుంది. ఈ విషయాన్ని మండలాధ్యక్షుడు వెంకటరమణ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వెంటనే ముళ్ల పొదలను శుభ్రం చేయాలని ఆదేశించారు. దీంతో గ్రామస్తులు కూటమి నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కామరాజు నాయక్, సింగిల్ విండో చైర్మన్ మహమ్మద్ రఫీ, కడ సభ్యుడు రఘు, మునీంద్ర నాయక్, మురళి గ్రామస్తులు పాల్గొన్నారు.


సీఎం సహాయ నిధి చెక్కులు అందిస్తున్న టిడిపి నాయకులు

సీఎం సహాయ నిధి పేదలకు భరోసా: టిడిపి

ప్రజాశక్తి- రామకుప్పం: సీఎం సహాయ నిధి పేదలకు భరోసా అని టిడిపి నాయకులు పేర్కొన్నారు. సీఎం సహాయ నిధికి వివిధ ఆరోగ్య సమ స్యలపై పేద ప్రజ లు దరఖాస్తు చేసుకున్నారు. గురువారం టిడిపి కార్యాలయంలో కూటమి నేతలు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందించారు. 11 మంది దరఖాస్తు చేసుకోగా 8 లక్షల 16 వేల రూపాయలు అందించారు. కూటమి ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికీ చంద్రబాబు చొరవతో సహాయ, సహకారాలు అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నేతలు మునస్వామి, నారాయణాచారి, మండల అధ్యక్ష ,మాజీ అధ్యక్షులు వెంకటరమణ ఆనంద రెడ్డి, కార్యదర్శి రామరాజు నాయక్, నేతలు సీతాపతి, రామ్మూర్తి, రవి రెడ్డి, జ్ఞానశేఖర్ రెడ్డి, కృష్ణారెడ్డి, మునీంద్ర నాయక్, వెంకటేష్ ,ఆదిల్, లోకేష్, మురళీమోహన్, నాగరాజు పాల్గొన్నారు.

మాజీ మంత్రికి వినతులు

ప్రజాశక్తి -సోమల: నియోజకవర్గంలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి కి వినతిపత్రాలు అందించారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తిరుపతి కపిల తీర్థం ఆలయంలో దీక్షను స్వీకరించగా ద్వారకనాథరెడ్డి, సదుం యర్రాతి వారి పల్లె కోటమలై కొండపై వెలసిన అయ్యప్ప స్వామి ఆలయంలో మాలాధారణ స్వీకరించారు. తిరుపతి నుండి సదుం అయ్యప్ప స్వామి ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. మాజీ మంత్రి రాకను తెలుసుకున్న వైసిపి కార్యకర్తలు, నాయకులు, అయ్యప్ప స్వామి ఆలయానికి చేరుకొని నియోజక వర్గంలోని పలు సమస్యలపై ఆయనకు వినతి పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో సదుం జెడ్పిటిసి సోమశేఖర రెడ్డి, పొదలకుంటపల్లి , ఎంపీటీసీ నాగభూషణం రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా గురు దత్తాత్రేయ జయంతి

ప్రజాశక్తి-కుప్పం: కుప్పం పట్టణం హెచ్‌పి రోడ్డులోని షిరిడి సాయిబాబా ఆలయంలో గురు దత్తాత్రేయ జయంతిని పురస్కరించుకుని గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుప్పం మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్, రాష్ట్ర వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ వేణు, కాణిపాకం ఆలయ కమిటీ డైరెక్టర్ వసంతమ్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఘనంగా కార్తీక పౌర్ణమి పూజలు

ప్రజాశక్తి-పలమనేరు: చిత్తూరు జిల్లా పలమనేరు లోని కనకదుర్గ దేవాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా విశేష పూజలు , కలశ జ్యోతుల ఉత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా గురువారం సాయంత్రం పలమనేరు గంగమ్మ గుడి వీధిలోని కాశీ విశ్వేశ్వర దేవస్థానం (శివాలయం) దగ్గర భక్తులు పెద్ద మట్టి ప్రమిదల్లో 365 లేక 02 పెద్ద వత్తులతో దీపాలు వెలిగించుకుని శివప్రదక్షిణ చేశారు. ఇందులో అధికంగా భక్తులు, మహిళలు, పెద్దలు, హిందూ ధర్మ రక్షకులు అందరూ కుటుంబ సమేతంగా బంధుమిత్రులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

చిత్తూరు అర్బన్: చిత్తూరు రూరల్ మండలం చెరువు ముందు ఊరు గ్రామం స్వయంభుగా వెలసిన వీరాంజనేయ స్వామి దేవస్థానంలో కార్తీక పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త మురగయ్య మాట్లాడుతూ ప్రతి నెల పౌర్ణమి రోజున స్వామివారికి ఉదయం అభిషేకం, అలంకరణ, ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం, సాయంకాలం స్వామివారికి గణపతి హోమం, రాత్రి వివిధ సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తామని స్వామివారి దర్శనార్థం తమిళనాడు కర్ణాటక ఆంధ్ర రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ మొక్కులను తీర్చుకుంటారని తెలిపారు.



బాల్య వివాహాల నిరోధంపై ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

బాల్య వివాహాలు చేస్తే చర్యలు

ప్రజాశక్తి -గంగాధర నెల్లూరు: బాలికలకు వివాహాలు చేస్తే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని ఐసిడిఎస్ సూపర్వైజర్ అనురాధ అన్నారు. తూగుండ్రం ఉన్నత పాఠశాలలో ముక్తభారత్ కార్యక్రమంలో భాగంగా గురువారం బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం పై బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో బాలికలకు కొన్ని కుటుంబాల్లో బాల్య వివాహాలు చేస్తున్నారని వాటిని విడనాడాలని కోరారు. అనంత బాలికలతో హైస్కూల్ గ్రౌండ్ లో మానవహారం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సంగీత, అంగన్వాడి టీచర్లు గీత ,లోకేశ్వరి, గుణవతి, స్వచ్ఛంద సంస్థ సభ్యులు రామారావ్, హనీషా పాల్గొన్నారు.

పశువుల సంరక్షణపై అవగాహన

ప్రజాశక్తి- రామకుప్పం: పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గురువారం రామకుప్పం మండల పరిధిలోని భిరుగుండ్లపల్లి గ్రామంలో పాడి రైతుల ఆవులకు గర్భకోశం వ్యాధులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిడిపి రామకుప్పం క్లస్టర్ ఇంచార్జ్ రవి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామీణ ప్రాంతంలో రైతుల జీవనధారమైన పాడి పశువుల సంరక్షణకు ప్రభుత్వం ఇలాంటి పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. పశు సంరక్షణకు పాడి రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పశు సిబ్బంది పలు సూచనలు అలందించారు. ఈ పశు వైద్య శిబిరంలో బూత్ ఇన్‌చార్జ్ బాలసుబ్రహ్మణ్యం, నాయకులు రంగా రెడ్డి, శివ, కిరణ్ కుమార్, విజయ్ కుమార్, పశుసంవర్ధక శాఖ నుండి విజిలాపురం సెంటర్ నుండి సతీష్, కొంగణపల్లి సెంటర్ నుండి సంధ్యారాణి, టి.మంజునాథన్,ఆర్ స్వాతి హాజయ్యారయ్యారు.


పశువులకు వైద్యం అందిస్తున్న పశువైద్యులు

చెరువులను తలపిస్తున్న రోడ్లు



ప్రజాశక్తి- గంగాధర నెల్లూరు: మండలంలోని ఆవలకొండ కండ్రిగ దళితవాడ చర్చి వద్ద వర్షం పడితే నీరు కాలువకు పోయే మార్గం లేకుండా రోడ్డుపై నిలిచిపోవడంతో వాహనదారులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు.

నిత్యం ఈ రోడ్డుపై చిత్తూరుకు, మండల కేంద్రమైన గంగాధర నెల్లూరుకు నిత్యం ఈ రహదారిలో రాకపోకలు సాగిస్తూ ఉంటారు. రోడ్డుపై నీరు నిలవడంతో మధ్యలో గుంత ఉండేది వాహనదారులకు తెలియక పోవడంతో రాత్రి వేళలో ప్రయాణం చేసే సమయాల్లో వాహనదారులకు గాయాలు ముప్పు తప్పడం లేదు. అధికారులు,ఈ నీటిని కాలువకు వెళ్లే మార్గాన్ని బాగు చేయాలని వాహనదారులు, గ్రామస్తులు, చుట్టుపక్కల గ్రామస్తులు అధికారులను వేడుకుంటున్నారు.

నాయకుల హామీలు నీటి మూటలు!

ప్రజాశక్తి- పూతలపట్టు: ప్రజా ప్రతినిధుల మాటలు నీటి మూట లేనని మరోసారి తేటతెల్లమైంది. రాష్ట్రంలో రోడ్ల సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కార మయ్యాయని, 'రాష్ట్రంలో ప్రజలు సంతృప్తిగా ఉన్నారు..' అని మూడు నెలల క్రితం రోడ్డు భవనాల శాఖ మంత్రి అసెంబ్లీ సమావేశాల్లో మాట్లా డారు. కానీ క్షేత్ర స్థాయిలో ఇందుకు విరుద్ధంగా గ్రామీణ రహదారులు ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. కొన్నిచోట్ల తారు రోడ్లు కనుమరుగై మట్టి రోడ్లు దర్శనమిస్తున్నాయి. మరి కొన్నిచోట్ల బావులను తలపించేలా పెద్ద పెద్ద గుంతలు ప్రజలను ప్రమా దాలకు గురి చేస్తున్నాయి. పూతలపట్టు మండలంలో కొన్ని రహదారుల దుస్థితి ఇందుకు అద్దం పడు తున్నాయి.

ఏళ్ల తరబడి దుస్థితిలో రహదారి

పూతలపట్టు మండల కేంద్రంలోని పశు వైద్య కేంద్రం ముందు నెలకొన్న రోడ్డు దుస్థితిలో వుంది. ఈ రహదారి బావిని తలపించేలా ఒకవైపు రోడ్డు పూర్తిగా కోతకు గురై గులకరాళ్లు తేలాయి. ఇక్కడ ఏమాత్రం చోదకులు అదుపు తప్పినా పెను ప్రమాదం సంభవించే అవకాశం వుంది. ఒకవైపు పెద్ద కాలువ లా ఉండడంతో ఒక వాహనం మాత్రమే వెళ్లాల్సిన పరిస్థితి. ఎదురుగా వచ్చే వాహనం ఆగి వెళ్లాల్సి వస్తోంది. రాత్రి సమయాల్లో ద్విచక్ర వాహన చోదకులు ఇక్కడ నిత్యం ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇక్కడే సచివాలయం కూడా ఉండడంతో ప్రయాణికుల రాకపోకలు అధికంగా ఉంటాయి.

తారు పోయి మట్టి మిగిలింది..

మండలంలోని బత్తల వారి పల్లె గ్రామం వద్ద తారు రోడ్డు పూర్తిగా కనుమరుగై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. నిత్యం ఇక్కడ ప్రమాదాలు సంభవిస్తున్న నేపథ్యంలో గ్రామస్తులు గుంతల్లో మట్టి పోశారు. కానీ ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో యధావిధిగా గుంతలు ఏర్పడ్డాయి. దీంతో చోదకులకు అవస్థలు తప్పడం లేదు. నాలుగు చక్రాల వాహనాలు సైతం ఇక్కడ వెళ్లాలంటే ఇబ్బందులు ఎదుర్కోక తప్పడం లేదు. బాటసారులు సైతం ఈ మార్గంలో వెళ్లడానికి తంటాలు పడుతున్నారు. చీకటి పడితే ఇక్కడ మరింత ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి.

చినుకు పడితే చిత్తడే..

మండలంలోని మిట్టపాలెం వద్ద చినుకు పడితే రహదారి చిత్తడిగా మారుతోంది. తారు రోడ్డుపై చిన్నపాటి వాగు నీరు పారు తుండడంతో కొన్ని సంవత్స రాల క్రితం తారు పూర్తిగా కను మగైంది. కొన్ని రోజులు వాహనాల రాకపోకలు సైతం ఆగి పోవడంతో గ్రామస్తులు మట్టి పోసి రహదారి మరమ్మతు లు చేపట్టారు. ప్రస్తుతం అప్పుడప్పుడూ కురుస్తున్న వర్షాలతో మట్టి కొట్టు కుపోయి బావులను తలపించేలా గుంత లు ఏర్పడడంతో రాక పోకలకు తీవ్ర అంత రాయం ఏర్పడుతోంది. ఈ మార్గం మరో 12 గ్రామాలకు అనుసంధానంగా ఉండడం వల్ల వాహనాల రాకపోకలు అధికంగా ఉంటా యి. ప్రజా ప్రతినిధుల మాటలు నీటి మూట లు గానే మిగిలాయి. ఇప్పటికైనా అధికారులు తగు చర్యలు తీసుకొని రహ దారుల మరమ్మతులు చేప ట్టాలని గ్రామీణ ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.


వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి -సోమల: సోమల మండలం ఎస్ నడింపల్లిలో వైద్య సిబ్బంది సహ కారంతో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీస ర్ గౌతమ్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలో ప్రతి ఒక్కరికీ బిపి, షుగర్ ఇతర రక్త పరీక్షలు నిర్వహించి వ్యాధికి మందులు, మాత్రలు పంపిణీ చేశారు. వృద్ధులు, వికలాంగులను ఎన్ఎస్ఎస్ విద్యార్థులు వైద్య శిబిరం వద్దకు సేవా భావంతో తీసుకొచ్చి వైద్య సేవలు అందించి తిరిగి వారి ఇళ్లకు చేర్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అమరేంద్ర కుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గిరి ప్రదక్షిణ



ప్రజాశక్తి -సోమల: మండల కేంద్రమైన సోమల సమీపంలో తిరుపతి రోడ్డులోని వెంకటేశ్వర స్వామి వారి పాదాల వద్ద నుండి నరివేపాని కొండ పౌర్ణమి గిరి ప్రదక్షిణను భక్తులు గ ం ం ం వా ం ం పాదయాత్ర చేసి ఘనంగా నిర్వహించారు. ఉదయం 6 గంటలకు 300 మందికి పైగా మహిళలు, పిల్లలు, వృద్ధులు, పురుషులు ఆలయం వద్దకు చేరుకొని ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించి గిరి ప్రదక్షిణ పాదయాత్ర చేశారు. మధ్యాహ్నం ఒంటిగంటకు సుబ్రహ్మణ్య స్వామి ఆలయం వద్దకు చేరుకొని అన్నదానం నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు.



ఆలయ హుండీ ఆదాయం లెక్కింపు

ప్రజాశక్తి- పలమనేరు: పలమనేరు శ్రీసత్య గంగమ్మ దేవస్థాన హుండీ ఆదాయం రూ.1,81,042 లు ఆదాయం వచ్చింది. పలమనేరు లోని శ్రీసత్య గంగమ్మ దేవస్థాన హుండీ ఆదాయం రూ.1,81,042 వచ్చినట్లు ఈవో కమలాకర్ తెలిపారు. 4 నెలలకు హుండీ ద్వారా భక్తులు అమ్మవారికి సమర్పించిన కానుకలను మదనపల్లె డివిజన్ దేవదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ పి శశి కుమార్ పర్యవేక్షణలో గురువారం లెక్కించారు. ఈవో కె.కమలాకర్, దేవస్థాన సిబ్బంది, అమ్మవారి భక్తులు పాల్గొన్నారు.

అఖండ -2 సినిమా టికెట్..

రూ.5 లక్షలకు కొన్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి చిత్తూరు అర్బన్ : ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమైన నందమూరి బాలకృష్ణ నటించిన అఖండ-2 సినిమా టికెట్టును చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ రూ.5 లక్షలకు కొనుగోలు చేశారు. గురువారం బాలకృష్ణ అభిమానుల సంఘం నాయకులు ఎమ్మెల్యే ను కలిసి సినిమా టికెట్టు ను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బాలకృష్ణ అభిమానిగా సినిమా విజయవంతం కావాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. బాలకృష్ణ అభిమానుల కోరిక మేరకు నగరంలో బాలకృష్ణ పేరుతో బస్సు షెల్టర్ నిర్మాణం, ఇతర సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో నందమూరి బాలకృష్ణ చిత్తూరు టౌన్ అధ్యక్షులు ఎల్.డి.నాయుడు, జిల్లా అధ్యక్షుడు మురళి నాయుడు, మాజీ అధ్యక్షుడు మురళీ నాయుడు, సంఘం నాయకులు పాల్గొన్నారు.

సమావేశం విజయవంతం చేయండి: ఎంఈఓ


సమావేశ ఏర్పాట్లు చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-సోమల: విద్యాశాఖ ఆదేశానుసారం శుక్రవారం నిర్వహించనున్న మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశాన్ని మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు , తల్లిదండ్రులు, విద్యార్థులు విజయవంతం చేయాలని ఎంఈవోలు విజయకుమారి, శివ రత్నమ్మ పేర్కొన్నారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ మండలంలో ఐదు జిల్లా పరిషత్, ఉన్నత పాఠశాలలు, రెండు ప్రాథమి కోన్నత పాఠశాలలు, 56 మండల ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయని 2,966 మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారని తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ఉదయం తొమ్మిది నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు సమావేశం నిర్వహించాలని ప్రజాప్రతి నిధులు, మండల స్థాయి అధికారులు సమావేశాల్లో పాల్గొంటా రన్నారు. ముఖ్యంగా విద్యార్థుల విద్యాభివృద్ధి, ప్రోగ్రెస్ కార్డులో విద్యార్థుల మార్కులు చర్చించి వెనుకబడిన విద్యార్థులను ఎలా ముందుకు తీసుకు రావాలనే విషయాలు చర్చిస్తారన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని అందరికీ అందిస్తామని తెలిపారు. ఎలాంటి రాజకీయ చర్చలు లేకుండా విద్యార్థుల విద్యాభివృద్ధి పాఠశాలల అభివృద్ధి సమస్యలపై మాత్రమే సమావేశం నిర్వహించాలని తెలిపారు.

సిబిఎన్ సర్వే ద్వారా ఉపాధి : ఎంపీడీవో




ప్రజాశక్తి -శాంతిపురం: యువతకు ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి పెంపునకు గ్రామాలలో సిబిఎన్ కమ్యూనిటీ సర్వేను ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ కడ ద్వారా ప్రత్యేకంగా చేపడుతున్న ఈ సిబిఎన్ కమ్యూనిటీ బాసిడ్ నీడ్స్ సర్వేలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి పెంపులో భాగంగా కడపల్లెలో నిర్వహిస్తున్న సర్వేను ఎంపీడీవో ఏపీఆర్ కుమార్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఈ సిబిఎన్ సర్వేలో సచివాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శి, ఇంజినీరింగ్ అసిస్టెంట్, వెల్ఫేర్ అసిస్టెంట్ మహిళా పోలీసు , తదితరులు గ్రామాలలోని అన్ని ఇళ్లనూ సందర్శించి వివరాలు సేకరిస్తారు. ఈ సర్వేలో డిజిటల్ వాడుక వివరాలు, వ్యవసాయ సంబంధిత వివరాలు, ఉపాధి కల్పన, విద్య వివరాలు, యోగా సంబంధిత వివరాలను సర్వే సిబ్బంది సేకరిస్తారు. ఈ సిబిఎన్ సర్వేను ఒక నెలలో పూర్తి చేసి, సేకరించిన వివరాల ఆధారంగా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి పెంపునకు తగు చర్యలు చేపడుతునట్లు ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్ర మంలో డిప్యూటీ ఎంపీడీవో ఈశ్వరన్న, పంచాయతీ కార్యదర్శి అంజంద్ బాషా, సచివాలయ సిబ్బంది, స్థానిక నాయకులు దొరస్వామి,పెరుమాల్ పాల్గొన్నారు.

తల్లిదండ్రులు స్పందించాలి: ఎంఈఓ



ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండలంలోని పాఠశాలలలో విద్యార్థుల విద్యాభ్యాస పురోగతిని సమయానికి తెలుసుకోవడం తల్లిదండ్రుల బాధ్యత అని మండల విద్యాశాఖ అధికారి బెల్లం జనార్ధన్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. ప్రతి పాఠశాలలో శుక్రవారం నిర్వహించనున్న పేరెంట్స్-టీచర్స్ కమిటీ (పిటిసి) సమావేశాలకు తల్లిదండ్రులు హాజరు కావడం ద్వారా పిల్లల చదువు, ప్రవర్తన, ప్రతిభ, అవసరమైన మార్పులు వంటి అంశాలను ప్రత్యక్షంగా ఉపాధ్యాయుల నుండి తెలుసుకోవచ్చని తెలిపారు. విద్యార్థులు తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే విద్యలో ముందుకు సాగుతారని నేడు సంబంధిత పాఠశాలలో నిర్వహించే పిటిసి సమావేశాలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని పిల్లల విద్యాభివృద్ధికి తోడ్పడా లన్నారు. మండలంలోని అన్ని పాఠశాలల్లో పిటిసి సమా వేశాలు క్రమబద్ధంగా జరుగుతున్నాయని, హాజరు శాతం పెరగాలని ఎంఈఓ ఆకాంక్షించారు. తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమన్వయంతోనే విద్యార్థుల భవిష్యత్ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు.

ఉపాధ్యాయ కార్యవర్గం ఎన్నిక


పిఆర్‌టియు యాదమరి మండల నూతన కార్యవర్గ నాయకులు

ప్రజాశక్తి -యాదమరి: చిత్తూరు జిల్లా శాఖ కార్యాలయంలో ఎస్‌టి యు యాదమరి మండల శాఖ కౌన్సిల్ సమావేశం గురువారం నిర్వహించారు. యాదమరి ఉపాధ్యాయుల యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఎన్ను కున్నారు. యాదమరి పిఆర్‌టియు యూనియన్ అధ్యక్షులుగా సుబ్రహ్మణ్యం పిళ్లై, గౌరవ అధ్యక్షులుగా విశ్రాంత ఉపాధ్యా యులు గుణశేఖరన్ ప్రధాన కార్యదర్శిగా రంగనాథం, జిల్లా కౌన్సిలర్లుగా గణపతి, రమేష్ ఉపాధ్యక్షులుగా ఎస్ఎన్ బాషా, ఓబుల్ రెడ్డి, లోహితానంద వల్లి కార్యదర్శులుగా మణి రెడ్డి, తులసీ రామ్, కన్వీనర్‌గా నాగ భూషణం, మహిళ కన్వీనర్‌గా ఉమ, మహిళా కార్యదర్శులుగా ప్రమీల కుమారి, కస్తూరి, లక్ష్మి, రేవతి మల్లీశ్వరి ఎన్నిక య్యారు. ఎన్నికైన సభ్యులందరూ సంఘ పటిష్టతకు కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గంటా మోహన్, చిత్తూరు జిల్లా శాఖ అధ్యక్షులు మదన్ మోహన్ రెడ్డి, రాష్ట్ర కమిటీ కన్వీనర్ దేవరాజులు రెడ్డి వీరికి అభినందనలు తెలి పారు. ఎన్నికైన సభ్యులందరూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ సంఘ పటిష్టతకు అంకితభావంతో పని చేస్తామని తెలిపారు.


యూరియా పంపిణీ చేస్తున్న మండల వ్యవసాయ అధికారిణి భవాని

యూరియా పంపిణీ

ప్రజాశక్తి- గంగాధర నెల్లూరు: రైతులకు అండగా కూటమి ప్రభుత్వంపనిచేస్తుందని ఉప సర్పంచ్ రామ్మూర్తి రెడ్డి అన్నారు. గురువారం జీడి నెల్లూరు వ్యవసాయ అధికారిణి భవాని ఆదేశాలతో మండలంలోని కలిజవేడు రైతు సేవా కేంద్రంలో రైతుల యూరియా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఉప సర్పంచ్ రామమూర్తి రెడ్డి, ప్రభాకర్ నాయుడు, సుధాకర్ నాయుడు, రైతులు ప్రజలు పాల్గొన్నారు.


సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడివో

క్షేత్ర సహాయకులకు మెమోలు జారీ


ప్రజాశక్తి -శాంతిపురం :. ఉపాధి హామీ క్షేత్ర సహాయకులకు మండల అధికారి మెమోలు జారీ చేశారు. ఉపాధి హామీ పనులపై శాంతిపురం మండలంలో ప్రతి బుధవారం ఉపాధి హామీ సిబ్బందితో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షకు క్షేత్ర సహాయకులు ఎలాంటి ముందస్తు అనుమతి పొందకుండా గైర్హాజరు కావడం, వేతనదారులకు పనిదినాల కల్పనలో వెనుకబడి ఉంటున్నారని మండల అధికారి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయం పై మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఈ నెల 3వ తేదీ మెమో జారీచేశారు. అయితే చెంగుబళ్ళ, చిన్నారిదొడ్డి, దండికుప్పం, గుంజార్లపల్లి, కర్లగట్ట, మఠం, యం.కె.పురం, రేగడదిన్నేపల్లి , తుమ్మిశి గ్రామ పంచాయతీలకు సంబంధించిన క్షేత్ర సహాయకులకు ఎంపిడిఓ ఇచ్చిన ఆదేశాలు పాటించక నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఉన్నతాధికారుల నుండి ఎలాంటి ముందస్తు అనుమతి పొందకుండా సమావేశానికి గైర్హాజరయ్యారు. మెమోలు అందుకున్న క్షేత్ర సహాయకులకు డిసెంబరు నెల జీతం నిలిపివేశారని తెలిపారు.


గ్రామాల్లో పరిశీలిస్తున్న జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్

గ్రామాల్లో జ్వరాలను గుర్తించాలి

జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్

ప్రజాశక్తి -బంగారుపాళ్యం : గ్రామాల్లో జ్వరాలను గుర్తించాలని జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్ అన్నారు. గురువారం మండలంలోని కేజీ సత్రం గ్రామంలో ఇంటింట సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో జ్వరాలు ఉన్నవారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేసుకోవాలని నూతనంగా వచ్చిన వైరస్ వల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉందని ముందస్తు గుర్తిస్తే వ్యాధిని తగ్గించుకోవచ్చని జ్వరం వచ్చిన వెంటనే పరీక్షలు చేసుకుని తగిన మందులు వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి జయశంకర్ ఆరోగ్య సహాయకులు శరత్ కుమార్, ఆరోగ్య కార్యకర్త మోతిలాల్, ఎం ఎల్ హెచ్‌పి అనూష, పలువురు ఆశాలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



సామగ్రి వితరణ చేస్తున్న దృశ్యం

సామగ్రి వితరణ

ప్రజాశక్తి- పలమనేరు : పలమనేరు ఏరియా ఆస్పత్రికి పలమనేరు కాఫీ బడ్డీస్ మిత్ర బృందం వీల్ చైర్లు, స్ట్రెచర్లు వితరణగా అందజేశారు. పలమనేరుకు చెందిన సుమారు 19 మంది కాఫీ బడ్డీస్ బృందంగా ఏర్పడి పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. అందులో భాగంగా గురువారం 2 చక్రాల కుర్చీలు, 2 స్ట్రెచర్లను ఆసుపత్రి సూపరింటెండెంట్ మమతా రాణికి అందించారు. అనంతరం ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్డు అందించారు.